క్లుప్తంగా

నేడు జగనన్న సురక్ష శిబిరం

నారాయణవనం: మండలంలోని వెంకటకృష్ణ పాళ్యం సచివాలయ పరిధిలో మంగళవారం జగనన్న సురక్ష శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ గుణశేఖర్ తెలిపారు. ఉదయం 8.30 గంటలకు ప్రారంభమయ్యే శిబిరంలో సత్య వేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ముఖ్య అతిథిగా పాల్గొంటారని చెప్పారు. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివా లయ ఉద్యోగులు, వలంటీర్లు, గృహసార థులు పాల్గొనాలని కోరారు.

అన్నదానం



అన్నప్రసాదాలను స్వీకరిస్తున్న భక్తులు

నారాయణవనం: తిరుమలకు వెళ్తున్న గోవింద మాల భక్తులు స్థానికులు అన్నప్రసాదాలను అందజేశారు. సుమారు 150 మంది చెన్నై నుం చి తిరుమలకు కాలినడకన పోతున్న 150 మం ది భక్తులు అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కందస్వామి, రవి, కృష్ణారెడ్డి, గిరి, శంకర్ మాట్లాడుతూ గత 11 ఏళ్లుగా చెన్నై నుంచి కాలినడకన తిరుమల మళయప్పస్వామి దర్శనార్థం వెళ్లే భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు.

వేలంలో ఆదాయం

ఏర్పేడు: మండలంలోని పెన్నగడం పంచాయ తీకి చేపల చెరువు వేలంలో రూ.1.75 లక్షల ఆదాయం చేకూరినట్లు ఎంపీడీఓ గిడ్డయ్య తెలిపారు. సోమవారం పెన్నగడంలో ఈఓపీఆ ర్డీ మురగయ్య ఆధ్వర్యంలో చేపల చెరువు వేలం జరిగిందన్నారు. గ్రామానికి చెందిన యుగంధర్ రూ.1.75 లక్షలకు చేపల చెరు వును దక్కించుకున్నట్లు చెప్పారు.

ఐఎఫ్‌పీ ప్యానల్ ప్రారంభం



బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఐఎఫ్‌పీ డిజిటల్ బోర్డ్

నారాయణవనం: మండలకేంద్రంలోని బాలి కల ఉన్నత పాఠశాలలో డిజిటల్ ప్యానల్‌ను పీఎంసీ చైర్‌పర్సన్ శ్రీవల్లి సోమవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం శశికళ మాట్లాడుతూ డిజిటల్ తరగతుల నిర్వహణ నిమిత్తం ఐఎఫ్‌పీ ప్యానల్‌ను ఏర్పాటు చేశామ న్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలను డిజిటల్ బోర్డులపై బోధించడంతో విద్యార్థులు సులు వుగా అర్థం చేసుకోగలరని తెలిపారు. దీర్ఘ కాలం గుర్తించుకునే అవకాశం ఉందన్నారు.

మృతుడి కుటుంబానికి చేయూత



నగదును అందజేస్తున్న కిషోర్‌రెడ్డి

ఏర్పేడు: మండలంలోని పాతవీరాపురం గ్రామానికి చెందిన దాము(47) అనారోగ్యంతో శనివారం మృతిచెందాడు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సూచనల మేరకు గున్నేరి కిషో ర్‌రెడ్డి సోమవారం గ్రామానికి వెళ్లారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి దహన సం స్కారాలకు రూ.10 వేల నగదును అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. సర్పంచ్ మం జుల, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గుర వారెడ్డి, నాయకులు మునిరెడ్డి, రవి, మోహన్ రెడ్డి, సుబ్రమణ్యం ఉన్నారు.

ట్రిపుల్ ఐటీకి ఎంపిక



సి. దివిష



వి. ప్రవీణ



జీ. దివ్య



వి. పూజ

సత్యవేడు: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 10వతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన నలుగురు విద్యార్థినులు నూజివీడు, ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్ ఐటీలకు ఎం పికై నట్లు హెచ్‌ఎం భారతి తెలిపారు. వీరిలో దివిష(574), నూజివీడు, ప్రవీణ(573) ఇడుపు లపాయ, జీ.దివ్య(562) ఇడుపులపాయ, వి.పూజ(550) ఒంగోలు ట్రిపుల్ ఐటీ సాంకేతిక కళాశాలలకు ఎంపికయ్యారు.

జాబ్‌మేళా రేపు

నగరి : ప్రభుత్వ డిగ్రీ కళాశాల జవహర్ నాలెడ్జ్ సెంటర్, కాల్ మన్ సర్వీసెస్ సెంటర్ చెన్నై సం యుక్తంగా బుధవారం టెలికాలర్ ఉద్యోగాలకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.వేణుగోపాల్ సోమవారం ఒక ప్రకట నలో తెలిపారు. ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన వారు ప్రస్తుతం డిగ్రీ ఫైనల్ చదువుతున్న వారు అర్హు లన్నారు. నెలకు రూ.13 వేల నుంచి రూ.15 వేల వరకు జీతం, ఉచిత వసతి సదుపాయం ఉంటుందన్నారు. వివరాలకు 9884787264, 9884304026లో సంప్రదించాలన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి
- తారకరామానగర్‌లో ఉత్సాహంగా గడప గడపకు మన ప్రభుత్వం



తారకరామానగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి



ఎమ్మెల్యేకు గజమాలతో స్వాగతం పలుకుతున్న స్థానికులు

రేణిగుంట: అర్హత ఉన్న ప్రతి నిరుపేదకు ముఖ్య మంత్రి జగనన్న అమలు చేస్తున్న నవరత్నాల సం క్షేమ ఫలాలు అందుతున్నాయని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం రేణిగుంట మం డలం కరకంబాడి పంచాయతీ తారకరామాన గర్‌లో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. తారకరామానగర్ ఇన్‌చార్జ్ మన్యం శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో పెద్దసం ఖ్యలో యువకులతో కలసి కట్టపుట్టాలమ్మ ఆలయం నుంచి తారకరామానగర్ వరకు బైక్‌ర్యాలీ సాగింది. బాణాసంచా, డప్పు వాయి ద్యాల నడుమ వర్షంలో తడుస్తూ ర్యాలీ ముందుకు కదిలింది. అనంతరం తారకరామానగర్‌లో ఆయనకు క్రేన్‌సహాయంతో గజమాలతో స్వాగతం పలికారు. ఆయన ఇంటింటికీ వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు నవరత్న పథకాల లబ్ధిపై ఆరా తీశారు. గ్రామంలో మౌలిక వసతుల గురించి స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. అర్హు లైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందజేస్తా మన్నారు. ఎవరైనా అర్హులై ఉండి సాంకేతిక కార ణాల చేత పథకాల లబ్ధి అందకుంటే వారి ఫిర్యాదు లను ప్రత్యేకంగా స్వీకరించి ‘ప్రజాదర్బారు’ కార్య క్రమం ద్వారా సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే గ్రామంలో మౌలిక వసతుల మెరుగునకు నిధులు మంజూరు చేయి స్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ప్రతి ఇంట నవరత్నాలు ద్వారా వ్యక్తిగతంగా ఒక్కో పేద కుటుంబానికి మూడేళ్లలో సగటున రూ.4 లక్షల నుంచి రూ.8 లక్షల వరకు అందడం చాలా సంతో షంగా ఉందన్నారు. జగనన్న ప్రభుత్వంపై ప్రజ లకు పూర్తి విశ్వాసం ఉందని, ఎంత మంది ఒక్కటైనా రానున్న ఎన్నికల్లో జగనన్నే మళ్లీ ముఖ్య మంత్రి కావడం తథ్యమన్నారు. కార్యక్రమంలో రేణిగుంట ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సం ధ్యారాణి, వైస్ ఎంపీపీ సుజాత, మన్యం శ్రీనివాసు లరెడ్డి, జువ్వల దయాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, యోగేశ్వరరెడ్డి, ఖదీర్, సర్పంచ్‌లు ఈశ్వ రమ్మ, నగేశం, ఎంపీటీసీ సభ్యులు కన్నయ్య, కృ ష్ణమూర్తి, వెంకటయ్య, రాజేష్, రమేష్, రమణ, కాలేషా, సుబ్బారెడ్డి, అమ్ములమ్మ, తులసి, షాహిద, విజయలక్ష్మి, శోభ, రవీంద్ర, సుబ్రమ ణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణలో తాగునీరే కీలకం



ఆరోగ్య సంరక్షణ కరపత్రాలను స్థానికులకు పం పిణీ చేస్తున్న యోగా గురువు సురేష్ నాయుడు

వరదయ్యపాళెం: ఆరోగ్య సంరక్షణలో మనం తాగే నీరే కీలకమని సహజ సంపద సంస్థ వ్యవస్థాప కులు, ప్రముఖ యోగా గురువు సురేష్ నాయుడు అన్నారు. సోమవారం వరదయ్యపాళెంలో నిర్వ హించిన ఆరోగ్య అవగాహన శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆరోగ్య సంరక్షణ గురించి పలు సూచనలు, సలహాలు తెలిపారు. పరగడుపున వీలైనంత ఎక్కువగా మంచి నీటిని సేవించడం వల్ల అంతర్గత అవయవాలు శుభ్రపడడంతో పాటు అనేక రకాలైన వ్యాధులను అరికట్టవచ్చన్నారు. భో జన సమయంలో కూడా వీలైనంత వరకు మంచి నీరు తాగవద్దని సూచించారు. భోజనం తర్వాత కనీసం 2 గంటల పాటు నీరు తాగకుండా ఉంటే ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చన్నారు. ఆరోగ్య సం రక్షణకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డైనమిక్ ఫౌండేషన్ ప్రతిని ధులు బాలకృష్ణ, మాడస్వామి, సురేష్ రెడ్డి, లతీఫ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నేడు వరదయ్యపాళెంలో జగనన్న సురక్ష

వరదయ్యపాళెం: మండల కేంద్రం వరదయ్యపాళెం మేజర్ పంచాయతీ వరదయ్యపాళెం-1 సచివా లయ పరిధిలో జగనన్న సురక్ష సదస్సు జరుగుతుం దని ఎంపీడీఓ సుబ్రమణ్యం రాజు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆది మూలం ముఖ్యఅతిథిగా పాల్గొంటారని పేర్కొ న్నారు. అన్నిశాఖల అధికారులు, స్థానిక సర్పం చులు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతి నిధులు హాజరుకావాలని ఆయన కోరారు.

మణిపూర్ అల్లర్లపై నిరసన



నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

శ్రీకాళహస్తి: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ కూడ లిలో మణిపూర్ ఘటనలపై సీపీఎం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రం, మణిపూర్‌లోని బీజేపీ ప్రభుత్వం అల్లర్లపై సరిగ్గా వ్యవహరించడం లేద న్నారు. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిం చాలని కోరారు. నాయకులు కుమార్, వెలివేం ద్రం, ఉస్మాన్‌బాషా, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరానికి స్పందన



కంటి పరీక్షలను నిర్వహిస్తున్న వైద్యులు

నారాయణవనం: రాష్ట్రీయ సేవాసమితి (రాస్) మంగళవారం మండలంలోని వెంకటకృష్ణపాళ్యం శివాలయంలో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వ హించింది. రాస్ మహిళా పొదుపు సంఘాల సభ్యులు, వృద్ధుల సౌకర్యార్థం చెన్నై శంకర్ నేత్రా లయ వైద్యులతో కంటి పరీక్షలు నిర్వహించినారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సర్పంచ్ ధర్మలింగం మాట్లాడుతూ మనిషికి అన్ని అవ యవాలలో కళ్లు చాలా ముఖ్యమైనవన్నారు. చూపు లేకపోవడం ఎంత కష్టంగా ఉంటుందో ఊహించు కోలేమని అన్నారు. 40 ఏళ్లు దాటిన వారు క్రమం తప్పకుండా కంటి వైద్య పరీక్షలు చేయించుకో వాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహిస్తున్న రాస్ సేవలను గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. సుమారు వందమందికి పైగా మహిళలు, వృద్ధులు పరీక్షలను నిర్వహించున్నారు. వీరిలో 32 మంది కంటి ఆపరేషన్‌ను ఉచితంగా చెన్నైలో శంకర్ నేత్రా లయంలో ఆపరేషన్ చేయిస్తున్నట్లు రాస్ ప్రతినిధి రవి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పొన్ను స్వామి, ఆలయ ధర్మకర్త చంద్రయ్య, అన్భళగన్, ప్రకాష్, మునిరత్నమ్మ, సుజన పాల్గొన్నారు.

పకడ్బందీగా భూ రీసర్వే



పిచ్చాటూరు: సమీక్షిస్తున్న జేసీ బాలాజీ



వరదయ్యపాళెంలో..

పిచ్చాటూరు: మండలంలో చేపట్టనున్న భూ రీస ర్వేను పకడ్బందీగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ బాలాజీ సూచించారు. సోమవారం మధ్యాహ్నం జేసీ బాలాజీ స్థానిక తహసీల్దారు కార్యాలయానికి చేరుకుని రెవెన్యూ అధికారులు, సచివాలయ సర్వేయర్లతో సమీక్ష నిర్వహించారు. భూ రీసర్వే ప్రక్రియకు ముందస్తు పూర్తి చేయవలసిన అంశా లపై దిశానిర్దేశం చేశారు. ప్రతిరోజు 20 ఎకరాల చొప్పున ముందస్తు ప్రక్రియను పూర్తి చేసి సిద్ధంగా ఉండాలన్నారు. అందుకు అవసరమైన సలహాలు, సూచనలను తెలపడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు మధుసూదన్ రావు, డిప్యూటీ తహసీల్దారు వెంకటేశన్, సీనియర్ అసి స్టెంట్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగలో..

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని భూముల రీసర్వేను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టరు బాలాజీ తెలిపారు. ఆయన సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఆయన తహ సీల్దారు, డీటీ, వీఆర్‌ఓ, సర్వేయర్లతో భూముల రీస ర్వేపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం భూముల రీసర్వేను ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని, ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా రీసర్వేను పూర్తి చేయాలన్నారు. మండలంలోని 35,406 ఎకరాల ప్రభుత్వ, ప్రైవేటు భూముల ఉన్నాయని, భూముల రికార్డులను పరిశీలించి, వాటిపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఇందు కోసం వీఆర్‌ఓలు, సర్వేయర్లు రికార్డులను సిద్ధం చేసుకోవాలన్నారు. గతంలో కొనుగోలు చేసిన ప్రైవేటు భూముల వివరాలను సేకరించాలని తెలి పారు. భూముల రీసర్వే పారదర్శకంగా జరగాలని, గ్రామాల్లో రీసర్వేపై గ్రామసభలు నిర్వహించాల న్నారు. కార్యక్రమంలో డీటీలు చంద్రబాబునా యుడు, శివయ్య, ఆర్‌ఐ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

వరదయ్యపాళెంలో..

వరదయ్యపాళెం: మండలంలో రీసర్వే కార్యక్ర మాన్ని వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలె క్టర్ పి.బాలాజీ సూచించారు. సోమవారం వరద య్యపాళెం ఎంపీడీఓ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. ప్రస్తుతం మండలం లోని 4 రెవెన్యూ గ్రామాల్లో జరుగుతున్న భూముల సర్వే ఎలా జరుగుతుంది? మిగిలిన గ్రామాల్లో ఎలా నిర్వహించాలనే విషయాలపై పలు సూచ నలు, సలహాలు ఇచ్చారు. అలాగే మండలంలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృ ష్టి సారించాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్ గౌరిశంకరరావు, ఎంపీడీఓ సుబ్రమ ణ్యం రాజు, డిప్యూటీ తహసీల్దార్ శాంతి, ఆర్‌ఐ వేణుగోపాల్, సర్వేయర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు



ప్రభుత్వ భూమిలో నాటిన రాళ్లను తొలగిస్తున్న వీఆర్వో, పోలీసులు

ఏర్పేడు: మండలంలోని గుండ్లకండ్రిగలో ఆక్రమ ణకు గురైన ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికా రులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. గ్రామ స్తులు రైతు భరోసా కేంద్రం గోదాం నిర్మించడానికి గ్రామంలోని కొంత ప్రభుత్వ భూమిని సిద్ధం చేశారు. అయితే గ్రామానికి చెందిన ముగ్గురు టీడీపీ నాయకులు ఆ భూమిలో ఆదివారం రాత్రి ఇసుకను తోలి రాళ్లు వేసి ఆక్రమించేందుకు ప్రయ త్నించారు. సర్పంచ్ జయముని గ్రామస్తులతో కలిసి తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందనలో కలెక్టర్ వెంకటరమణారెడ్డికి ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ ప్రభుత్వ భూమిలో వేసిన రాళ్లు, ఇసుకను తొలగించాలని తహసీల్దార్ శివప్రసాద్‌ను ఆదేశించారు. తహసీ ల్దార్ ఆదేశాల మేరకు వీఆర్వో రాజశేఖర్, పోలీసు లతో సంఘటనా స్థలానికి చేరుకుని ఆక్రమణను తొలగించారు. హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.

స్వగ్రామంలో గాలి సోముశేఖర్‌రెడ్డి



ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద గ్రామస్తులతో గాలి సోముశేఖర్‌రెడ్డి

ఏర్పేడు: కర్ణాటక రాష్ట్రానికి చెందిన మాజీ ఎమ్మెల్యే గాలి సోముశేఖర్‌రెడ్డి తన స్వగ్రామం ఎండీపుత్తూ రులో సోమవారం సందడి చేశారు. ఆయనకు స్థానిక సర్పంచ్ మోహనప్రియ, గ్రామస్తులు పూలమాలలు, శాలువాలతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. ముందుగా తమ కులదైవం మునీశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. చిన్న నాటి స్నేహితులతో కలిసి కొంతసేపు ముచ్చటిం చారు. అలనాటి తీపి జ్ఞాపకాలను పంచుకున్నారు.

ఆర్థిక సాయం



గాయపడిన మిత్రునికి ఆర్థిక సాయం అందజేస్తున్న మిత్రబృందం

శ్రీకాళహస్తి: గాయపడిన మిత్రునికి అతని స్నేహితులు ఆర్థిక సాయం అందించారు. పట్టణానికి చెందిన వంశీకృష్ణది నిరుపేద కుటుం బం. ఓ ఆలయంలో పూజారిగా పనిచేస్తున్నాడు. రెండు రోజుల క్రితం ఆలయం నుంచి ఇంటికి వచ్చే సమయంలో ప్రమాదవశాత్తు కాలికి తీవ్రగాయ మైంది. పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందిన తరువాత ఇంటికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న 1989-90 జెడ్పీ బాలుర ఉన్నత పాఠ శాలలో చదివిన మిత్రబృందం రూ.20 వేలు సేక రించి సోమవారం అతనికి అందజేసింది.

స్కూటర్ ను ఢీకొన్న ట్రాక్టర్

చంద్రగిరి(తిరుపతి రూరల్): పూతలపట్టు-నాయు డుపేట జాతీయ రహదారి చంద్రగిరి మండలం తొండవాడ బ్రిడ్జి వద్ద స్కూటర్‌ను ట్రాక్టర్ ఢీకొన డంతో వ్యక్తి తీవ్ర గాయాలపాలైన ఘటన సోమవారం చోటుచేసుకుంది. తొండవాడకు చెం దిన శ్రీను తిరుపతికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి ద్వి చక్ర వాహనంపై బయల్దేరాడు. తొండవాడ వద్ద వేగంగా వచ్చిన ట్రాక్టర్ స్కూటర్‌ను ఢీకొట్టడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు.

నాడు-నేడు పనుల పరిశీలన



పాఠశాల అదనపు గదులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ చంద్రశేఖర్

సత్యవేడు: బాలికల ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పనులను వేగవంతం చేయాలని ఎంపీడీఓ చంద్రశేఖర్ సూచించారు. సోమవారం ఆయన స్థానిక ఎంఈఓ రవితో కలిసి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లా డుతూ పాఠశాలను రూ.1.19 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఇందులో అదనపు గదుల నిర్మాణానికి రూ.35 లక్షలు, ప్రహరీ నిర్మాణానికి రూ.45 లక్షలు, పాఠశాలలో 10 రకాల వసతుల కల్పనకు రూ.39 లక్షలు కేటాయించామన్నారు. అంతకుముందు విద్యా ర్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనం నాణ్య తను పరిశీలించారు. సాంబారులో ఉప్పు ఎక్కు వగా ఉందని వంట వారికి సూచించారు. సోమవారం స్కూల్‌కు 90 మంది విద్యార్థులు హాజరయ్యారని, మెనూ ప్రకారం పొంగల్, చిక్కీ, గుడ్డు విద్యార్థులకు వడ్డిస్తున్నట్లు హెచ్‌ఎం హెచ్ ఎం లలిత తెలిపారు. అనంతరం వారు మాట్లా డుతూ నాణ్యమైన పప్పుదినుసులు వినియోగిం చాలని, రోజూ పాత్రలు శుభ్రంగా కడగాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశిం చారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా నగదు పంపిణీ



బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా నగదు సాయం అందిస్తున్న సర్పంచ్ ఏలుమలై

పిచ్చాటూరు: నాగలాపురం మండలం కొట్టకాడు గ్రామంలో బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకం కింద రూ.10 వేలు నగదును అధికారులు, ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. శనివారం కొట్ట కాడులో కుమార్(37) అనే వ్యక్తి అనారోగ్యంతో మరణించారు. సమాచారం అందుకున్న స్థానిక సర్పంచ్ ఏలుమలై విషయాన్ని వెల్ఫేర్ అసిస్టెంట్ హరి దృష్టికి తీసుకెళ్లి వైఎస్సార్ బీమా పథకం కింద తక్షణ సాయంగా సోమవారం రూ.10 వేలును కుమార్ కుటుంబ సభ్యులకు అందించారు. మిగి లిన రూ.90 వేలును త్వరలో మంజూరు చేస్తామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. కార్యక్ర మంలో ఎంపీటీసీ సభ్యులు రాజా, వైఎస్సార్ టీయూసీ చైర్మన్ ఏలుమలై, నాయకులు చెల్లయ్య, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

స్పందన వినతులను పరిష్కరించండి



పార్లపల్లి సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీడీఓ నరసింహరావు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని గ్రామ సచి వాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది స్పందనలో వచ్చే వినతులను ఎప్పటికప్పుడు పరిష్కరించా లని, అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అందిం చాలని సిబ్బందిని ఎంపీడీఓ నరసింహరావు ఆదే శించారు. ఆయన సోమవారం పార్లపల్లి, పల్లమాల గ్రామాల్లోని గ్రామ సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివా లయ సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలి పారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వర్ణమంజుల, సచి వాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ప్రముఖులు



హైకోర్టు మాజీ న్యాయమూర్తి సీవీ నాగార్జునరెడ్డి

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీ శ్వర స్వామిని సోమవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శ్రీకాళహస్తి పైప్స్ ప్రైవేట్ లిమి టెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సురేష్ కండేవాల, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, ఏపీ ఎలక్ట్రికల్ రెగ్యులేటరీ కమిషన్ చైర్‌పర్సన్ సీవీ నాగార్జునరెడ్డి, కర్ణాటక మాజీ ఎమ్మెల్యే సోమశేఖర్‌రెడ్డి ఉన్నారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతర గురు దక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వ చనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్ర సాదాలు అందజేశారు.

యువకుడిపై కేసు నమోదు

వరదయ్యపాళెం: మద్యం మత్తులో ఓ మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో పాటు అత్యాచారా నికి ప్రయత్నించిన యువకుడిపై కేసు నమోదైనట్లు ఎస్‌ఐ నాగార్జునరెడ్డి తెలిపారు. గోవర్ధనపురానికి చెందిన ప్రశాంత్ (29) అదే గ్రామానికి చెందిన ఓ మహిళ (49) గత శనివారం రాత్రి ఇంట్లో నిద్రిస్తుం డగా అర్ధరాత్రి వేళ ఆమె ఇంటికి వెళ్లి మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. అనంతరం అత్యాచారా నికి ప్రయత్నించడంతో ఒక్కసారిగా ఆమె కేకలు పెట్టడంతో ప్రశాంత్ పరారయ్యాడు. ఈ ఘటనపై బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేసి సోమవారం కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న యువకుడిని త్వరలోనే అరెస్టు చేస్తామని ఎస్‌ఐ పేర్కొన్నాడు.

నవయుగ కవి చక్రవర్తి జాషువా



బీఎన్‌కండ్రిగ: కల్లివెట్టులో గుర్రం జాషువా చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

బుచ్చినాయుడుకండ్రిగ: సామాజిక ప్రయోజనాల కోసం ప్రజల్లో తన రచనల ద్వారా చైతన్యాన్ని రగి ల్చిన కవి సామ్రాట్, నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అని అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు యువశ్రీమురళి అన్నారు. సోమవారం గుర్రం జాషువా వర్ధంతిని కల్లివెట్టు జెడ్పీ ఉన్నత పాఠశాల్లోని ఉపాధ్యాయులు, విద్యా ర్థులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటా నికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని హెచ్చు తగ్గులను వెతికి, దానికి గల కారణాలను పరిశీలించి, చతుర్వర్ణ వ్యవస్థను నిలదీసేలా తన రచనలో తెలిపారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

శరవేగంగా బస్సు షెల్టరు నిర్మాణ పనులు



శరవేగంగా జరుగుతున్న బస్‌షెల్టరు నిర్మాణ పనులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని పీవీకండ్రిగ గ్రామ పంచాయతీ పరిధిలోని కృష్ణాపురం ఎస్టీ కాలనీ క్రాస్ వద్ద ఎంపీ నిధులతో నిర్మిస్తున్న బస్సు షెల్టర్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతు న్నారు. బస్సు షెల్టరు లేక ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ ఇబ్బంది పడుతున్నామని తిరుపతి ఎంపీ గురుమూర్తికి విన్నవించారు. దీనిపై స్పందించిన ఎంపీ మద్దిల గురుమూర్తి బస్ షెల్టరు నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయ డంతో నిర్మాణపనులు శరవేగంగా జరుగుతు న్నాయి. దీంతో ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న బస్‌షెల్టరు నిర్మాణంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు ఎంపీ గురుమూర్తికి కృతజ్ఞతలు తెలిపారు.

అరణ్యపర్వ పారాయణం ప్రారంభం

తిరుమల: తిరుమల నాదనీరాజనం వేదికపై జరుగుతున్న మహాభారత ప్రవచనాల్లో భాగంగా సోమవారం రాత్రి అరణ్యపర్వ పారాయణం ప్రారంభమైంది. తిరుపతిలోని ఎస్వీ వేద విశ్వ విద్యాలయం ఆచార్యులు పవన కుమార శర్మ ప్రవ చనం వినిపించగా, అతిథి అధ్యాపకులు డాక్టర్ భరద్వాజ శర్మ శ్లోకపారాయణం చేశారు. ఎస్వీ సం గీత కళాశాల అధ్యాపకురాలు కె.వందన శ్రీకృష్ణ సంకీర్తనలను రాగయుక్తంగా గానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎస్వీబీసీ ప్రతిరోజూ రాత్రి 8 నుంచి 9 గంటల మధ్య ప్రత్యక్ష ప్రసారం చేస్తోంది. ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, ధర్మగిరి వేద విజ్ఞాన పీఠం ప్రిన్సి పల్ కేఎస్ఎస్.అవధాని తదితరులు పాల్గొన్నారు.